# అధ్వానంగా రోడ్లు.. పట్టించుకోని అధికారులు..

**సీతారాంపురం పెన్ పవర్-ఆగస్టు 28**

సీతారాంపురం గ్రామంలో నడిబొడ్డున రోడ్డ అంత గుంటల మయంతో నిండిపోయి ఉంది. బస్టాండ్ సెంటర్ నుంచి ఎల్ వి ఆర్ కాలేజ్ ప్రాంతం వరకు రోడ్డంతా ఇరువైపులా కొట్టుకుపోయి ఉంది. నిత్యం బస్సులు. ఆటోలు. బైకులు తిరుగుతుండే ఈ ప్రాంతంలో స్కూల్ పిల్లలు ఎక్కువగా వస్తూపోతూ ఉంటాడు ఇలా మార్జిన్ లేక ఎన్నో యాక్సిడెంట్లు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. స్థానిక బస్టాండ్ సెంటర్ నందుగల బ్రిడ్జి కి అవతల గుంటలతో నిండిపోయి ఉంది అటు అధికారులు ఇటు పంచాయితీ వాళ్లు ఎవరిని దీన్ని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. దీనిపై పంచాయితీ మరియు అధికారులు స్పందించి ఈ ఈ గుంతలు మరియు మార్జిన్ ను సరి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# పాడి పశువులలో లింగ నిర్ధారిత వీర్యము ద్వారా పడ్డదుడల ఉత్పత్తి

## డాక్టర్. వై.వి. కామేశ్వరరావు.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

పాడి పశువులలో లింగ నిర్ధారిత వీర్యము ద్వారా పడ్డదుడల ఉత్పత్తి పాడి పశువులు ఆవులు, గేదెలలో లింగ నిర్ధారిత వీర్యమును కృత్రిమ గర్భధారణకు ఉపయోగించి 90% ఆడదుడలను పొందవచ్చునని కావలి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ .వై.వి కామేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ పాడి పశువులలో లింగ నిర్ధారిత వీర్యము చేయుట గురించి వివరించారు.

**చేయదగిన పశువులు**

(1) రెండవ లేదా మూడవ ఈత పశువులను ఎంపిక చేసుకోవాలి. (2)మంచి పోషణ కలిగి ఆరోగ్యంగా ఉన్న పశువులు. (3)రుతుచక్రము క్రమముగా ఉండవలెను.(4) ఎదకాలము మిడ్ హీట్ నుండి లేట్ హీట్ సమయంలో కృత్రిమ గర్భధారణ చేయాలి.

**చేయకూడని పశువులు**

(1)తొలి ఈత పడ్డలకు లింగ నిర్ధారిత వీర్యము వాడరాదు. (2)గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులు. (3)సరియైన పోషణ లేక బలహీనంగా ఉన్న పశువులు. (4)రుతుక్రమము సక్రమంగా లేని తిరగకట్టే పశువులు.

**రుసుము:**

లింగ నిర్ధారిత వీర్యము ఒక డోసుకి 150 రూపాయల రుసుము చెల్లించవలెను. ఒక ఎదకు ఒక డోస్ మాత్రమే ఉపయోగించాలి. ఒకపాడి కాలములో రెండు డోసులు ఉపయోగించవచ్చును.

**లింగ నిర్ధారిత వీర్యం యొక్క ఉపయోగములు**

(1)90% పైగా ఆడదూడలు పుడతాయి.

(2)పుట్టిన దూడలు మంచి పాలు దిగుబడి గల పాడిపశువులుగా వృద్ధి చెందుతాయి.

(3)మంచి వ్యాధి నిరోధకత కలిగి ఉంటాయి.

(4) మన వాతావరణానికి అనువుగా పెరుగుతాయి.


(5) పాడి రైతుకు ఆర్థికంగా మంచి లాభాలు చేకూరుతాయి.

(6) పాడి పరిశ్రమ లాభసాటిగా ఉంటుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కోళ్లఫారం వ్యర్థాలతోనే

# ఈగల మోత!

ఇబ్బందులు పడుతున్న ప్రజలు,విద్యార్థులు ప్రజారోగ్యం పట్టని అధికారులు







**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 28,**

నియోజకవర్గ పరిధి, గంగవరం పంచాయతీ కేంద్రంలోని ఓ కోళ్లఫారంలో అపరిశుభ్రతతో బాటు విచ్చలవిడిగా ఉన్న కోళ్లవ్యర్థాల నుండీ ఈగలు వృద్ధి చెంది ఎక్కడపడితే అక్కడ వాలుతున్నాయి. తద్వారా స్థానికులతో బాటు చుట్టుప్రక్కల నున్న అన్ని పాఠశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ కోళ్లఫారానికి సమీపంలో ఒక వైపు ప్రధాన రహదారి,మరోవైపు బైపాస్ రోడ్డు కలదు.అలాగే ఈఫారానికి అత్యంత సమీపంలో పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, పోలీసు స్టేషన్ అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి.ఇటువంటి ప్రదేశంలో అన్ని ద్విచక్ర వాహనాలపై,విద్యార్థుల తరగతి గదుల్లో ఉండి మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు వీటి తాకిడి మరింతగా ఉంటుంది.విద్యార్థుల ఆహారాలపై కుప్పలు కుప్పలుగా వచ్చి వాలుతున్నాయి.అలాగే స్థానికంగా ఉన్న గృహాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.ఇలా ఈగల మోతతో ఇటు ప్రజలు కానీ,అటు విద్యార్థులు కానీ ఏవైనా అంటువ్యాధులకు గురైతే ఏంటి పరిస్థితని పలువురు భయం వ్యక్తం చేశారు.

**ప్రజారోగ్యం పట్టని అధికారులు**

కోళ్లఫారం నుండీ మూకుమ్మడిగా వస్తున్న ఇలా ఉంటే దీనిపై అధికారులు ఏమాత్రం స్పందించక పోగా కోళ్లఫారం యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఇంతవరకూ కోళ్లఫారం యాజమాన్యానికి ఎటువంటి సూచనలు చేయడం లేదు.కావున ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కోళ్లఫారం యాజమాన్యంపై చర్యలు తీసుకొని ప్రజలు మరియు విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన కమిషనర్

**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

కావలి మునిసిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో రెండు రోజులు కార్యక్రమంలో భాగంగా గురువారం రైల్వే రోడ్ లోని మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు వారు తయారు చేసిన వస్తువులతో అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అర్బన్ మార్కెట్ ను మునిసిపల్ కమీషనర్ జి శ్రావణ్ కుమార్ ప్రారంభించడం జరిగినది. ముఖ్యంగా మెప్మా సభ్యులు తయారు చేసిన వస్తువులు వస్త్రా, కథ, ఆభరణ మరియు ఆహారానికి సంబందించిన రాగి పిండి ,మల్టి గ్రెయిన్ పిండి, వడియాలు, ఊరగాయలు , మగ్గం వర్క్ శారీస్ ,పింగాణీ గ్లాసులు ,పింగాణీ బొమ్మలు ,ఫినోయల్



,వర్క్ బ్లౌజ్ లు ,ఎంబ్రాయిడరీ డ్రెస్ లు వంటి వస్తువులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యము చిన్న వ్యాపారముల నుంచి పెద్ద పెద్ద వ్యాపారము చేసుకోవచ్చు. ద్వారా పొదుపులు సంఘ మహిళలు తయారు చేసినవి ఆన్లైన్ మార్కెటింగ్ చేసుకొనుటకు అవకాశము తద్వారా లాభాలు పొందవచ్చు అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు లక్షాదికారి కావాలి అనేది ప్రభుత్య లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు పంచసూత్రాలు పాటించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సాయి రాం, పట్టణ అధ్యక్షురాలు నన్నపనేని సుభాషిని, సి ఎం ఎం భారతి, సి.ఓ.లు - బి. కొండయ్య, కె. ప్రతాప్ కుమార్, కె. అరుణ కుమారి, %౦%. ప్రసన్న, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం పలు ఆల యాల్లో, వినాయక విగ్రహాల వద్ద జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధిలోని కమల గణపతి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి పట్టణంలోని అన్నపూర్ణ క్లాత్ మార్కెట్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి పట్టణం బృందావనం కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. భగత్ సింగ్ కమిటీ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేసిన గణ నాదుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. కావలి పట్టణం పాతూరు శివాలయంలోని వినాయకుడిని ఎమ్మెల్యే దర్శిం చుకున్నారు. స్వామి వారి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం శివాలయంలోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంకటాచలం మండలంలో కాకాణి పర్యటన





**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 28**

వెంకటాచలం మండలంలో కనుపూరు, వడ్డీపాళెం, కసుమూరు గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, పలు విషయాలు చర్చించిన మాజీ మంత్రి కాకాణి. కనుపూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల గాయపడిన కనుపూరు గ్రామ సర్పంచ్ నాటకం శీనయ్యను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. వడ్డీపాళెం గ్రామంలో ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తురకా శీనయ్య ను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో పర్యటించి, ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుసేన్ సతీమణి చనిపోవడంతో, హుసేన్ ఇంటికి వెళ్లి, పరామర్శించి, ధైర్యం చెప్పిన మాజీ మంత్రి కాకాణి. కసుమూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవళ్ల రమణయ్య తల్లి ఇటీవల మరణించడంతో, వారి కుటుంబ సభ్యులను, ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ కు గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పాతపాటి కొండయ్యను పరామర్శించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.

## వినాయక చవితి ఘనంగా నిర్వహిస్తున్న జనసేన నేత తులబందుల సురేష్...

**సీతారామపురం పెన్ పవర్-ఆగస్టు28**



సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి, గౌతమ్ నగర్, వడ్లవారిపల్లి గ్రామాలలో పలుచోట్ల నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు నాసేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీ రావు సలహా మేరకు అయ్యవారిపల్లి జనసేన నాయకుడు తులబందుల సురేష్ అండగా నిలిచాడు. అయ్యవారిపల్లి గ్రామంలో అన్నదానం, అయ్యవారిపల్లి మెయిన్ రోడ్డు వద్ద, వడ్ల వారి పల్లి గ్రామాలలో వినాయక బొమ్మలను, గౌతమ్ నగర్ లో జరిగే వినాయక ఉత్సవాలకు డెకరేషన్ లైటింగ్ లను ఏర్పాటు చేయించారు. అయ్యవారిపల్లి పంచాయతీ అభివృద్ధిలో భాగంగానే గత కొన్ని సంవత్సరాలుగా సొంతనిధులతో పలు, సేవా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని జనసేన నాయకుడు తులబందుల సురేష్ తెలిపారు.

## విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### మండల విద్యాశాఖ అధికారులు.



**కావలి -పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల కోసం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నేడు పట్టణంలోని జడ్పీ బాయ్స్ హైస్కూల్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య (1), సిహెచ్. వెంకటసుబ్బయ్య (2), తెలిపారు. కావున ఈ క్యాంపునకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి 17 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని వీరిని ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షించి ఉపకరణాలకు సిఫారసు చేస్తారని తెలిపారు. వినికిడి యంత్రం, వీల్ చైర్ సిపి చైర్, రోలేటర్, ఎం ఆర్ కిట్ , బ్రైలీ కిట్, మొదలగు ఉపకరణాలు అందజేస్తారని అన్నారు. దీనికి అవసరమైన డాక్యుమెంట్స్ 3 పాస్ ఫొటోస్ ,ఆధార్ కార్డ్,సదరం సర్టిఫికెట్, యు డి ఐడి కార్డు, గుర్తింపు కార్డులను, తీసుకొని క్యాంపునకు హాజరు కావాలని అని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలిన్కో ద్వారా త్వరలో ఉపకరణాలు ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో అమెరికా నివాసి బద్రి లంకెళ్ళ



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 28 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లు దర్శనానికి చిత్తూరు నివాసి అమెరికాలో స్థిరపడిన బద్రి లంకెళ్ళు కమిషనర్ - మాడిసన్ మెట్రోపాలిటన్ సీవరేజ్, డిస్ట్రిక్ట్ కమిషన్ సభ్యులు విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధుబాబు. సీనియర్ రిపోర్టర్ షేక్ రఫీ స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు ఆశీర్వాదం ఇప్పించారు.

## కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28**

కూటమి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను ఎట్టిపరిస్థతుల్లో అలాగే స్మార్టు మీటర్లను అడ్డుకుంటామని వామపక్ష పార్టీల నేతలు స్పష్టం చేసారు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షులు సిపిఐ మంజునాథ,సిపిఎం ధనమ్మ అధ్యక్షత వహించారు. 2వేల సంవత్సరం ఆగస్టు 28వ తేదీన పోలీసుకాల్పుల్లో బషీర్ బాగ్ లో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లర్పిస్తూ "ప్రతిజ్ఞదినం" నిర్వహించారు. ఇందులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గిరిధర్ గుప్తా,సీపీఐ కమిటీ సభ్యులు కోదండ రామయ్య అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పేదప్రజలపై భారాలను మోపడం ఆపాలన్నారు. ట్రూఅప్ ఛార్జీలను నిలిపి వేయాలని, విద్యుత్ ఛార్జీలను పెంచరాదని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు సంజయ్ హారతి,గంగప్ప, లక్ష్మయ్య,గుర్రప్ప శంకరప్ప,రమేష్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తాము.

### హెచ్చరించిన కావలి ముస్లిం మైనారిటీ నేతలు.



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 28**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురించి ఇష్టారీతిన మాట్లాడితే తాట తీస్తామని కావలి పట్టణ ముస్లిం మైనారిటీ నేతలు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. గురువారం కావలి పట్టణంలోని షాదీ మంజిల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ముస్లిం మైనారిటీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్‌సీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి ముస్లింలకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకుడన్నారు. ఎప్పుడైనా ముస్లిం సోదరులకు సమస్య వస్తే ముందుగా స్పందించి పరిష్కారం చూపే వ్యక్తి ఆయనే అని అన్నారు. ఇలాంటి నాయకుడిపై అబద్ధ ఆరోపణలు చేసి నెల్లూరులో కూర్చొని మాట్లాడటం అన్యాయం అని అన్నారు. నెల్లూరు వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకుడు సమీర్ ఖాన్ వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. నీకు నిజంగా ధైర్యం ఉంటే కావలి టౌన్‌కి వచ్చి మాట్లాడి చూపించాలని, కావాలంటే మేమే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ నాయకులందరినీ కూర్చోబెడతామన్నారు. అప్పుడే నీ ఆరోపణలు ఎంత అబద్ధమో బయటపడతాయని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిలు కావలి రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం తగదన్నారు. మా ఎమ్మెల్యే ఏ తప్పూ చేయలేదన్నారు. కావలి ప్రజలు గెలిపించిన నాయకుడిని అవమానించడం మేము సహించమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేసిన సేవలు ఒక్కటిన్నర సంవత్సరంలోనే కనిపిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాల్లో ప్రతాప్ రెడ్డి చేయని అభివృద్ధి పనులు ఆయన చేశారన్నారు. బురియల్ గ్రౌండ్ సహా ముస్లింల సమస్యల పరిష్కారంలో క్రిష్ణారెడ్డి ముందుంటారన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు కేవలం ప్రెస్ మీట్లు పెట్టి బిల్డప్ ఇచ్చే వాళ్ళే అని మైనారిటీ నేతలు విమర్శించారు. కావలిలో ముస్లింల పరిస్థితి తెలుసా? అని సమీర్ ఖాన్ ను ప్రశ్నించారు. సమాజం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుని మాట్లాడాలని, బయట కూర్చొని ఆరోపణలు చేయడం మానుకోమని హితవు పలికారు. ఇకపై మా ఎమ్మెల్యే గురించి ఒక్క మాట మాట్లాడినా మేము నేరుగా ఎదుర్కుంటామని, ఇది మా చివరి హెచ్చరిక" అని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీం, అన్సర్, అర్షియా బేగం, ఖమర్ బాబు, ఫిరోజ్, రఫీ, రసూల్, మన్సూర్, ఆశిఫా, పర్వీన్ జానీ, అజ్మల్, అల్తాఫ్, ఎస్దాని, ఇమ్రాన్, మహబూబ్ బాషా, తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిలో కుళ్ళిన మహిళ మృతదేహం స్థానికులా... స్థానికేతరులా?

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 28**



ఇటీవల కాలంలో అత్యధికంగా ఆరు బయట ప్రాంతాల్లో అనుమానాస్పద మహిళా మృతదేహాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం పెళ్లకూరు మండలంలోని కలవకూరు గ్రామ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో గుర్తించలేని పరిస్థితిలో ఉన్న కుళ్ళిన మృతదేహన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం స్థానికులది మాత్రం కాదని సమీప గ్రామస్తులు అంటున్నారు. స్థానికేతరులు హత్య చేసి నదిలో వదిలేసారా ! అ త్యాయత్నానికి పాల్పడి, హత్య చేసి ఇసుకలో పూ డ్చారా ? అనే అనుమానాలు కూడా స్థానికుల వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కూలీ పనుల కోసం ఆ గ్రామానికి సమీపంలో ఉన్న మేనకూరు సెజ్ పరిశ్రమలకు పొరుగు రాష్ట్రాల నుంచి అనేకులు వస్తుంటారు. కలవకూరు గ్రామానికి కాళహస్తి పట్టణం కూడా సమీపంలో ఉంది. ఆ ప్రాంతం వారు ఎవరైనా అయి ఉంటారేమో అని ఆలోచనలు వ్యక్తపరుస్తున్నారు. ఏదేమైనా మహిళ వారం రోజుల క్రితం చనిపోయి ఉంటుందని చర్చించుకుంటున్నారు ఆ మహిళ గుర్తుపట్టలేని స్థితికి చేరింది అనే కోణం ఆలోచిస్తే నీటి తడి తోపాటు ఇసుక పొరల కింద మహిళ శవం గుర్తించలేని రూపురేఖలుగా పూర్తిగా మారి ఉన్నాయి. ఏది ఏమైనా ఇటీవల అనుమానాస్పదంగా చనిపోయిన మృతదేహాలు మహిళలే కావడంతో చర్చనీయాంశం. పెళ్లకూరు ఎస్ ఐ నాగరాజు సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పీఎం నిమిత్తం 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిక తరలించి కేసు నమోదు చేసి చనిపోయిన మృతదేహంపై విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఆర్ ఎస్ ఆర్‌లో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రోగ్రాం ముగింపు




**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి ఆధ్వర్యంలో 80 గంటల పైథాన్, వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం గురువారం సాయంత్రం తో పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఫినిషింగ్ స్కూల్ ఆఫ్ ఎంప్లాయబిలిటీ కార్యక్రమం కింద, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ వారి సహకారంతో 80 గంటల పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ శిక్షణా శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందనీ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాలు మరియు పరిశ్రమకు తగిన నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యం. ఇందులో పైథాన్ ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్‌లు, డేటాబేస్ ఇంటిగ్రేషన్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలపై శిక్షణ అందించారు. ఐ సి టి అకాడమీకి చెందిన శిక్షకురాలు శ్రీమతి నందిని తోట గారు ప్రాక్టికల్ ఆధారిత సెషన్లను నిర్వహించి, విద్యార్థులకు అనుభవపూర్వక పరిజ్ఞానం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్. రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వి. సునీల్ రెడ్డి గారు విద్యార్థులను భవిష్యత్తు నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మరియు ఐ సి టి అకాడమీ చేసిన కృషిని అభినందించారు. అలాగే విభిన్న విభాగాల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఈ శిక్షణ ద్వారా తమ కోడింగ్ నైపుణ్యాలు మరియు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అభిప్రాయపడ్డారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. రాజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి. రమణ రెడ్డి గారు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఐ సి టి అకాడమీ, %ఐఆర్పు% డాక్టర్ బి. సత్యనారాయణ రెడ్డి, మహిళా మెంటార్లు డాక్టర్ పి. బృందావని, శ్రీమతి కె. లిల్లీ గ్రేస్ మేరీ మరియు పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెరిటిపాడు పరిసర ప్రాంతాలలో చెత్త వేస్తే ఒప్పుకోము చెత్త ట్రాక్టర్లను అడ్డుకున్న పెరిటిపాడు గ్రామస్తులు



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగస్టు 28**

సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ప్రధాన సమస్య చెత్త నిల్వ ఉంచే స్థలం. ఆ సమస్యను పరిష్కార దిశగా పెరిటిపాడు పరిసర ప్రాంతంలో పది ఎకరాల స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, మరియు తహసిల్దార్ కు స్థలం ఇవ్వడం జరిగింది. కానీ ఆ స్థలంలో చెత్త వేసేందుకు కుదరదని పెరిటిపాడు గ్రామస్తులు చెత్త తీసుకుని వచ్చిన ట్రాక్టర్లను అడ్డుకున్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ మొత్తం సేకరించిన చెత్తను మా గ్రామం ముందు తీసుకొచ్చి వేయడం ఎంతవరకు సమంజసం అని పెరటిపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు.

## యోగ రాష్ట్ర పోటిలల్లో మరోసారి రెండు బంగారు పతకాలు సాధించిన మాస్టర్ అయిలం సుజాత









**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 28**

ఆగస్టు 21 - 24 వ తేదీ తాడేపల్లిగూడంలో 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ యోగసన స్పోర్ట్స్ ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి లో యోగ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని శ్రీ శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు (ఉమెన్ సీనియర్ ఫోర్వర్డ్ బెండ్ విభాగంలో మొదటి స్థానం మరియు ట్విస్టింగ్ బాడీ విభాగంలో మొదటి స్థానం) సాధించింది. అలాగే త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ.... యోగ వల్ల మన ఆరోగ్యం ఉల్లాసంగా, ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే మాస్టర్ కు విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ రోజు శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు







**తిరుమల/పెన్ పవర్/ ఆగస్టు 28**

ఈ రోజు ఉదయం తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి వర్యులు తమిళనాడు %ఆఖచ% పార్టీ అధినేత గౌ శ్రీ అన్బుమణి రాందాస్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు గౌ శ్రీ కొల్లు రవీంద్రా గారు మరియు చిత్తూరు శాసనసభ్యులు గౌ శ్రీ గురజాల జగ్మోహన్ గారితో కలసి శ్రీవారిని దర్శించుకున్న చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ %ఇ% డేవలోపమెంట్ చైర్మన్ డాక్టర్ సి ఆర్ రాజన్ గారు.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సి పి రాధాకృష్ణన్ వీడ్కోలు పలికిన కోలా ఆనంద్





**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 28 :**

తిరుమల పర్యటన పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణమైన ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ,సి పి రాధాకృష్ణన్ కార్యకర్తలతో కలిసి, రేణిగుంట విమానాశ్రయం నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప , చందు రాయల్, సిద్ధూ రాయల్, చోటు, రవి రాయల్, హుకుంసింగ్ తదితరుల పాల్గొన్నారు.

## విద్యుత్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ప్రతిజ్ఞ.




**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )ఆగస్టు 28**

ఆగస్టు-28-2000 సంవత్సరములో విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహిద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అశువులు బాసిన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి కి వామపక్ష పార్టీల కార్యకర్తలు ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యమ అమరవీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశం ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం త్రూణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలను వృధా కానివ్వమని మీరు చూపిన సమరసిల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం సాగిస్తున్న మోడీ ప్రధాని అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్తు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు దమ్ము దర్గా బాబు, శ్రీ విముక్తి సంఘటన నాయకులు యల్. శ్యామల సిపిఎం నాయకులు వై కృష్ణమోహన్, బి. కృష్ణయ్య, సిపిఐ నాయకులు పి. బోస్, వెంకటేశ్వర్లు, మాజీ ఉపాధ్యాయ నాయకులు గురునాథ శర్మ తోపాటు వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అమర వీరుల సాక్షిగా.. అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం

**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 28 :**

బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాల సాక్షిగా అదానీ స్మార్ట్ మీటర్లను అట్టుకుంటామని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ కూడలిలో గురువారం వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురుని బలిగొని నేటికి సరిగ్గా 25 ఏళ్లు గడుస్తోందన్నారు. ఆ ఘటన ఫలితంగా చంద్రబాబు అధికారాన్ని కోల్పోయారని గుర్తు చేశారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా అప్పట్లో చంద్రబాబు పాలన కొనసాగించారని మండిపడ్డారు. నేడు అదే పంథాను అనుసరిస్తూ ఓటమికి మరింత చేరువవుతున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా మేల్కొని ప్రజలపై అదానీ స్మార్ట్ మీటర్లు, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని రుద్దడం మానకుంటే మరో విద్యుత్ ఉద్యమం




తప్పదన్నారు. అనంతరం అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, లాల్ బాషా, సిపిఐ నేతలు గోపి, మించిల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డీసీసీబీలో అవకతవకలపై విచారణపూర్తి




**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 28**

వైసీపీ పాలనలో చిత్తూరు జిల్లా సహకార కేంద్రబ్యాంకు (డీసీసీబీ)లో చోటు చేసుకున్న అవినీతి, ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపిన డీఆర్వో మోహన్‌కుమార్ గతవారం తన నివేదికను కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు అందించారు.మాజీ ఎమ్మెల్సీ,టీడీపీ సీనియర్ నేత దొరబాబు గత పాలకవర్గం చేసిన తప్పిదాలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.ఇందుకు స్పందించిన ప్రభుత్వం సహకార చట్టం-51 ప్రకారం విచారణ జరిపి నివేదికను పంపాలని కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో విచారణ అధికారిగా డీఆర్వోను మార్చి నెలలో నియమిస్తూ జూలైలోగా నివేదికను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో పలు విడతలుగా వందమందికి పైగా బ్యాంకు అధికారులను, సింగిల్ విండోల సీఈవోలను,సిబ్బందిని, అప్పటి బ్యాంకు పాలకవర్గ చైర్‌పర్సన్ రెడ్డమ్మతో పాటు డైరెక్టర్లను విచారణకు హాజరుకమ్మని డీఆర్వో నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న వారందరూ డీఆర్వో ఎదుట హాజరై రాతపూర్వకంగా తమ సంజాయిషీని ఇచ్చారు. వాటన్నింటిని పరిశీలించి డీఆర్వో గత వారం కలెక్టర్‌కు విచారణ నివేదికను అందించారు.ఈ నివేదికను కూలం కుషంగా పరిశీలించి ఫ్యాక్ట్స్ అండ్ ఫైండింగ్స్‌తో తన నివేదికను ప్రభుత్వానికి ఈ వారంలోగా కలెక్టర్ పంపనున్నట్లు తెలిసింది.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం




**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 28:**

గూడూరు ఈవిఆర్ పల్లి నందు జరిగిన పార్టీ కార్యకర్త కోవూరు మురళి,స్వర్ణ కుమార్తె వివాహ నలుగు కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గూడూరు లోని పి వి ఆర్ కళ్యాణ పండపంలో జరిగిన తాలంకి రమణయ్య మనవుని బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు రహీం,ఇజ్రాయిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ ని సన్మానించిన... ఆది చారిటబుల్ ట్రస్ట్

**సీతారాంపురం పెన్ పవర్-ఆగస్ట్ 28**

ఈరోజు సీతారాంపురం లో గల సొసైటీ ఆఫీస్ నందు ఆది ఆది చారిటబుల్ ట్రస్ట్ వారు సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సోమనబోయిన రాజశేఖర్ ను .ఆది చారిటబుల్ ట్రస్ట్ వారు గురువారం సొసైటీ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు మాట్లాడుతూ మీరు ఇంకా ఎన్నో పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆది చారిటబుల్ ఆదినారాయణ మరియు కిషోర్. గురు. కుశాల్ శ్రీను. తదితరులు చైర్మన్ కు అభినందనలు తెలిపారు.



# కుంకీ ఏనుగు దాడిలో గాయపడిన రిటైర్ ఫారెస్ట్ ఉద్యోగి

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28**

పట్టణానికి సమీపంలోని ముసలిమడుగు వద్దనున్న ఏనుగుల క్యాంప్ నందు బుధవారం రిటైర్డ్ ఎఫ్ఆర్ఓ రఘునాథ్(60) ఓ కుంకీ ఏనుగు దాడిలో స్వల్పంగా గాయపడ్డాడు.చిత్తూరు టౌనుకు చెందిన ఆయనకు ఏనుగుల గురించి అవగాహన ఉన్న కారణంగా ఏనుగుల క్యాంప్ నందు ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ ఉన్నాడు. ఈనేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం జయంత్ ననియాల నుండి వచ్చిన ఏనుగుకు ఆహారం పెట్టడానికి వెళ్లాడు,ఈ క్రమంలో జయంత్ అనే ఏనుగు రఘునాథ్ ను తొండంతో తిప్పివిసిరి వేయడంతో ఆయన నుదుటిపైన రక్తగాయంతో బాటు ప్రక్కటెముకలకు లోపల గాయాలు కావడంతో గమనించిన అటవీశాఖ సిబ్బంది వెంటనే పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా ఆయనకు ప్రాథమిక చికిత్సచేసిన అనంతరం మెరుగైన చికిత్సకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయనకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.ఈ సమాచారం అందుకున్న సబ్ డీఎఫ్ఓ వేణుగోపాల్,ఎఫ్ఆర్ఓ



నారాయణ,ఎఫ్.ఎస్.ఓ.సురేంద్రా మరియు అటవీశాఖ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలం చేరుకుని పరిస్థితులను పరిశీలించి ,ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు.

## ప్రవర్ష జన్మదినం సందర్భంగా అల్పాహారం,రొట్టెలు, పళ్ళు పంపిణీ



**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

బోగోల మండలం అల్లిమడుగు పంచాయతీకి చెందిన రావినూతల ప్రవర్ష పుట్టినరోజు సందర్భంగా గురువారం ముంగమూరు ఆదరణ కేంద్రంలో బిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు రొట్టెలు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా ఆదరణ డైరెక్టర్ సింహాద్రి మాట్లాడుతూ ప్రవర్ష ఇలాంటి పుట్టినరోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు చేయాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల రాము కుటుంబ సభ్యులు శ్రీలేఖ పెనుగొండయ్య, శ్రీలక్ష్మి, ప్రదీప్, ప్రతిమ, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 28**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పాత రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల చేసింది. ఈ క్రమంలో గూడూరు లోని 7వ సచివాలయం లో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారులకు ఇంటివద్దనే స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తారని,సెప్టెంబర్ 15 వరకు ఈ కార్డుల పంపిణీ జరుగుతుందని సచివాలయ అడ్మిన్ కాలేషా తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత సులభతరం, పారదర్శకంగా నిత్యావసర సరుకులు అందుతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ రేష్మ,ఎడ్యుకేషన్ సెక్టార్ అధికారి శ్రీనివాసులు,రామయ్య,సచివాలయ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# డీసీసీ బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన




**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28,**

గంగవరం మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయం నందు రైతులు, ఖాతాదారులకు బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో పలమనేరు డీసీసీ బ్యాంక్ మేనేజర్ తిమ్మప్ప నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. డిసీసీ బ్యాంక్ ఇచ్చేటటువంటి సాధారణ రుణాలు,అలాగే బంగారు రుణాలపై తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పైన కూడా రుణాలు ఇస్తున్నామని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టేటటువంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,రుణాలు మంజూరు చేసే విధానంలో తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు.ఇందులో సూపర్ వైజర్ నాగరాజు,సీఈఓ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ట్రాన్స్ఫార్మర్ల ఆధునికరణ






**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 28**

బోగోలు పంచాయతీ బేతనయపేటలో లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులను ఎదుర్కొంటుండగా ఈ విషయాన్ని కావాలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫుర్లు ట్రాన్స్ఫార్మర్లను ఆధునికరించాలన్న ఆయన ఆదేశాల మేరకు గురువారం బేతనయ్యపేటలోని తక్కువ కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్లను తొలగించి వాటి స్థానంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగింది దీనితో ఆ ప్రాంత ప్రజలు కావలి శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ జడ రాయ స్థానిక యువత గోచిపాతల సంజయ్ పులివెందల వినోద్ పులివెందుల సుబ్బరాయుడు ఎండ్లూరి రాజేంద్ర కందల బన్నీ సైరస్ కందల డ్యాని తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ...



**సూళ్లూరుపేట, పెన్ పవర్, ఆగష్టు 28**

అమరావతి సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి వివరించి, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి గారిని కోరిన సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ గారు, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం గారు....., వీరి వెంట సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి తిరువూరు సుధాకర్ రెడ్డి గారు, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు గారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ్ నాయుడు గారు, పెళ్లకూరు మండల తెలుగుదేశం సంచి కృష్ణయ్య గారు, కుందాం మాజీ అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి గారు మరియు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన సీఐ మురళీమోహన్

**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 28,**

పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు అర్బన్ సిఐగా విధుల్లో చేరిన మురళీమోహన్ గురువారం మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. గంగవరం రూరల్ సీఐ గా పని చేస్తున్న ఈయన బదిలీపై పలమనేరు అర్బన్ స్టేషన్ కు విచ్చేశారు.దీంతో విధుల్లో చేరిన అనంతరం ఆయన ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలిశారు.శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఈసందర్భంగా సీఐకు ఎమ్మెల్యే సూచించారు.



# చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీల్ కుమార్







**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 28:**

గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవీఆర్ పల్లి, జానకిరాంపేట, బిసి కాలనీ ప్రాంతాల్లో జరిగిన వినాయక స్వామి పూజా కార్యక్రమాలు, ఉత్సవాల్లో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ప్రజలతో కలిసి పూజలు చేశారు.?బిసి కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలోనూ పాల్గొని భక్తులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,వినాయక చవితి పండుగ ప్రజలంతా కలసి ఒకటిగా జరుపుకునే పండుగ. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేది ఈ పండుగ అని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 28**

పట్టణంలోని శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో గురువారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగుభాషా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశులు అధ్యక్షతన తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలుగుభాషకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషి ఎనలేనిదని నేడు మనం నిజజీవితంలో సరళమైన భాష మాట్లాడుతున్నామంటే అందుకు ఆయన చేసిన ఉద్యమ ఫలితమేనని, కాబట్టి ఇటువంటి మహనీయుల జయంతిని జరుపు కోవడమే కాకుండా ఆయన భాషకోసం చేసిన సేవలను స్మరించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఇ.వాసు మాట్లాడుతూ.. 20వ శతాబ్ద ప్రారంభంలో గ్రాంధికభాష వలన విద్యార్థులే కాకుండా సామాన్యులు పడుతున్న కష్టాలను తెలిసిన గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాష ఉంటే భోదన సులభతరం అవుతుందని,దాని అమలుకు గొప్ప ఉద్యమాన్ని నడిపి, ఎంతోమంది గ్రాంధికవాదులు తిరస్కరించినా,తన శాయశక్తులా కృషి చేసి వ్యవహారికభాష అమలుకు తోడ్పడ్డారు. కాబట్టి ఈ రోజు మనం పత్రికల్లో, విద్యావ్యవస్థలో సరళమైన తెలుగు ఉందంటే అందుకు ఆయన చేసిన కృషి ఫలితమే కాబట్టి అటువంటి గొప్ప వ్యక్తి జయంతిని జరుపు కోడవం,మరియు ఆయన




సేవలు స్మరించుకోవడం మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుభాషలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, మరియు అధ్యాపకులు డాక్టర్ నందీశ్వరయ్య, సుబ్బయ్య నాయుడు, షేక్ బెనజీర్,కిరణ్ బాబు,రాజేష్, ఇంతియాజ్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ 2 రాజుపాలెం కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 28**

కొమరోలు మండలంలోని పలు మండల ప్రాథమిక పాఠశాలలను కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మంగళవారం ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం మండలంలోని జి వెంకటాపురం లో గల మండల ప్రాథమిక ఏకోపాధ్యాయ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా పాఠశాలల్లో అమలు జరుగుతున్న విద్యా విధానం విద్యార్థులకు అందిస్తున్న బోధన నాణ్యత మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర వాటిని పరిశీలించారు ఆ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుడు మొగల్ బేగ్ కు పలు సూచనలు సలహాలు ఇచ్చారు..విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు స్వీకరించారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడు బేగ్, సిఆర్పి రామాంజి తదితరులు పాల్గొన్నారు. కాగా రాజుపాలెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కూరాకు వారి పల్లె లోని మండల ప్రాథమిక పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జీవి చంద్రశేఖర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు ఆ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, సహోపాధ్యాయుడు కిరణ్ కుమార్, సిఆర్పి రామాంజి పాల్గొన్నారు. అనంతరం ఆయన మలికే పల్లెలలో గల మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.

# గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో గణపతి ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన మండపంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు గ్రామంలో పండుగ వాతావరణంతో కళకళలాడింది ప్రత్యేకంగా మండపంను రంగురంగుల దీపాలతో అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక నామస్మరణతో పూజలు నిర్వహించారు పండుగ సందడి ప్రజల ఉత్సాహం భక్తుల భక్తి రస పూరిత భాగస్వామ్యం ఈ వేడుకలకు మరింత ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గురువారం అయ్యలూరివారిపల్లి గ్రామంనకు చెందిన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల దేవగణాలకు అధిపతి, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకునే వినాయకుడు భాద్రపద మాసం చతుర్ధి నాడు జన్మనిచ్చినందున ఆ రోజున దేశ ప్రజలు వినాయక చవితి జరుపుకుంటారని, వినాయక చవితి పండుగ ప్రజలలో ఐక్యత భక్తి శ్రద్ధను పెంపొందించే పవిత్రమైన పండుగని అన్నారు ప్రతి ఇంట్లో గణేశుని ఆశీస్సులు ఉండాలని, విఘ్నేశ్వరుడు ప్రతి ఇంటికి ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం ప్రసాదించాలని, వినాయక స్వామిని ప్రార్థించడం వలన ఎలాంటి విఘ్నాలు తొలగి, ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి కలుగుతుందని, వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# అనివేటి మండప నిర్మాణానికి మంచిరాజు 50,000 వితరణ



**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 28**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. గురువారం పట్టణంలోని మంచిరాజు వెంకట మురళీమోహన్ ధర్మపత్ని అపర్ణ పెద్ద కుమారుడు వంశీ కృష్ణ, ధర్మపత్ని హనుమత్ ప్రశాంతి, కుమార్తెలు దీత్య ఆర్యాహి, ధృతి ఐనితి 50,000 అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## బిఎంఆర్ బిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కడియాల లలిత్ సాగర్




**దొనకొండ ఆగస్టు28 పెన్ పవర్**

మండలంలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన రాజ్యలక్ష్మి ఏజెన్సీస్ అధినేత బోరిగర్ల వెంకటేశ్వర్లు ఆరవల్లిపాడు గ్రామంలో బి ఎం ఆర్ బిల్లింగ్ స్టేషన్. ఇండియన్ ఆయిల్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై బి.ఎం.ఆర్ ఫిల్లింగ్ స్టేషను ప్రారంభోత్సవం చేసి ఈ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ చుట్టుప్రక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి అని అడిగి తెలుసుకుని బోరిగర్ల వెంకటేశ్వర్లుకు లలిత్ సాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ శివ కోటేశ్వరరావు, ఒంగోలు నియోజక వర్గ పరిశీలకులు మోడీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు,మాజీ ఏఎంసి చైర్మన్ వెంకటయ్య, బోరిగొర్ల ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 28**

మండల కేంద్రమైన సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను కనిగిరి డిఎస్పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు నిమజ్జనం ప్రశాంతంగా శాంతి భద్రతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు దొంగతనాలు నేరాలు జరగకుండా గట్టి నిఘా పెట్టాలని, పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మండల కేంద్రమైన సిఎస్పురం లోని దొంగతనం జరగకుండా వ్యాపారస్తులను సీసీ కెమెరాలు ఏర్పాట్ల ఏర్పాటు చేసుకునే విధంగా వ్యాపారులకు అవగాహన కల్పించాలని తెలిపారు అనంతరం స్టేషన్ పరిధిలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, స్థానిక ఎస్సై ఎం వెంకటేశ్వర నాయక్, వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



